[మనవి :– ఇది భారత కథ. అలనాటి సామాజిక న్యాయ సూత్రాలు అర్థవంతమైనవి. అభ్యుదయ దృక్పథం కలిగినవి కూడా అనిపిస్తాయి. పరిపక్వమయిన వారి సామాజిక సూత్రాలు అర్థం చేసుకోగలిగినప్పుడు మన స్థితి ఏమిటి ? అనే ప్రశ్న వస్తుంది. తప్పదు మరి !
—లల్లాదేవి.]

# క్షేత్రవతి

## లల్లాదేవి

అది గంగా తరంగిణులు జాలువారుతున్న పవిత్ర భూమి. భారతీయుల జాతి జీవనంలా, వారికి బహుకాలం నించి సంప్రదాయికంగా సంప్రాప్తమయిన అపూర్వ విచారధారలా జలజల మునుముందుకు సాగిపోతోంది జీవ జలధార !

గంగానదీ పవిత్ర జలాలతో చిత్తడి అయిన తీరభూములు సస్యశ్యామలంగా పంటలను అందిస్తున్నాయి. గంగా తీర పీఠభూములన్నీ సుసంపన్నమయి వర్ధిల్లుతున్నాయి.

అచటి ఏలిక బహుధా సంస్కార సంపన్నుడు. అతని ప్రజలు సుసంపన్నులు. శీలవంతులు. ప్రశాంత జీవన లాలన ఒక్కటే వారికున్న వ్యసనం.

ఆమె బలిని చేపట్టిన యిల్లాలు. ఆమె పల్లవాధరాలు పద్మరాగాలను తలపిస్తాయి. పలువరుస తరళిస్తే పులుకడిగిన ముత్యాల బారును తలపిస్తుంది. పసిమి మిసిమి చెలువారిన చెంపలు యౌవనకాంతులతో తరళిస్తున్నాయి.

బలిని వరించిన అదృష్టమంతా రాసి పోసినట్లుగా ఉన్న దామె. అతని మెడను కావిలించుకుని వక్షస్థలంపై ఊగాడుతున్న చాంపేయమాల ఆ ఇల్లాలు. రూప యౌవన విలాసాలకు సైదోడుగా మధురమయిన మనసున్న ఆ యిల్లాలి పేరు సుదేష్ణ.

బలి పత్ని గంగాతీరాన నులివెచ్చని ఎండలో పచ్చిపచ్చి పైరగాలి పీల్చుతూ తిరుగాడుతోంది.

ప్రశాంత సుప్రభాత సుందర సమయమే అయినా మనసంతా నిర్వేదమే నిండిపోతోంది. అంతర్యంలో అగ్ని గుండాలు బుగులుతున్నాయి.

ఆడదాని బ్రతుకు అర్థాలన్నీ మాతృత్వమనే మహనీయమయిన పదవిలోనే ఉన్నాయి. ఒకసారి తల్లి కాగలిగితేకాని మగువకు జీవితంలో నిజమయిన మాధుర్యమేమిటో అర్థం కాదు.

'అమ్మ' అని పిలిపించుకోగలగటమే కదా ఆడదానికి అపురూపమయిన వరం.

ఆ అర్థాలన్నింటి నించీ వంచితురాలయిన తరువాత బ్రతుకులో అర్థాలేమిటి? అని ఆలోచిస్తోంది రాజపత్ని అయిన సుదేష్ణ.

ఆ ఆలోచనలు బడబానలం సముద్ర జలాలను ఆవిరులుగా మార్చినట్లు ఆలోచనలను యిగుర్చుతున్నాయి. మనసులో మిగులుతోంది శూన్యమే.

ఒకతూరి సుదీర్ఘమయిన నిట్టూర్పు విడిచి తల ఎత్తి చూసిందామె. అల్లంత దూరాన అనుచరులందరినీ నిలువరించి పాదచారి అయివొస్తున్న ప్రభువు కన్పించినాడు. నిలచిపోయిందామె.

బలి వడివడిగా నడచివచ్చాడు. అంతఃపురాన పరిచారికలతో ఉపచారాలు చేయించుకోవలసిన సమయాన అర్థాంగి గంగాతీర సైకతాలలో ఒంటరిగా కన్పించటంతో విస్మయుడయినాడు బలి.

"రవి కిరణాల వెలుగులో చంద్రవదన దర్శన మివ్వటమే కదా ఈనాడు నాకు అందివచ్చిన అదృష్టం" అన్నాడు రాజు. అతని మాటల అర్థాలను అవగతం చేసుకుంది రాజపత్ని.

ఉదయ సంధ్యలో ఊరు విడిచి వచ్చినావేమి ? అని ప్రశ్నించటమే ఆ పొగడ్తకు అర్థం. పురుషాధిక్య ప్రపంచమిది. ఈ ప్రపంచంలో తన స్థానమేమిటో నిర్ణయించుకునే స్వేచ్ఛ ఆడదానికుండదు.

స్త్రీ ఎక్కడ వుండాలో ఏమి చేయాలో నిర్ణయించగలిగిన అధికారాలు పురుషునికి దక్కాయి.

రవి కిరణాలు సోకి తరళించే ఆమె వదనం రవ్వంత నల్లబడిపోయింది. ముఖాన్ని దింపుకుందామె.

"ప్రభూ ! మీరున్న చోటేకదా నాకు అంతఃపురం" అన్నదామె

బలి మహారాజు మరింక మాట్లాడలేకపోయినాడు. తాను ప్రదర్శించిన పురుషాధిక్యతకు ఆమె లొంగిపోయింది. ఈ ఆలోచన ఇచ్చిన ఆనందంతో ఆమెపట్ల ప్రసన్నుడయినాడు రాజు. "ప్రేయసీ ! పరిచారికలను వెంట తెచ్చుకుని ఉండవలసింది కదా ! ఈ ఏకాంతమెందుకు ?" అని ప్రశ్నించాడు.

చివ్వున తలఎత్తి చూసింది సుదేష్ణ. ఆమె కన్నులు పుష్పించిన కింసుక వనాలవలె అయినాయి. విచ్చిన తంగేడు వనంలా అరుణారుణమయింది ముఖం.

ప్రభూ ! బ్రతుకు అర్థాలన్నింటినించి


---

### దీపం పక్షి

నా చీకటి గదిలో వెలిగే
ప్రమిదలో
మలిగే వత్తిమంట రెక్కలు
టపటపా కొట్టుకొంటున్నాయి.
నిద్రకి దూరమైన కనురెప్పల్లా;
చమురు తాగే దీపం పక్షి
నా ఉనికి సహించలేక పోతోంది
గావును
నిద్ర రాని కళ్ళ భారంలో
హటాత్తుగా మాయమైంది.

—ఎస్.ఎ. రవూఫ్

వంచితను అయినాను. ఈ బ్రతుకుఅంతా అర్థరహితమయినప్పుడు ఇంకరాణివాసపు ఆధిక్యతను ప్రదర్శించుకోవటంలో అర్థమేమిటి? నా మనసుని అంటి తొలిచి వేస్తున్న నిర్వేదాన్ని సమయించేందుకు ఈ గంగాతీరసైకత స్థలాలే సరిఅయినవి.




మనసుని గాయపరిచే బాధను తనివితీరా అనుభవించేందుకు ఏకాంతమే కావాలి. దయచేసి మీరు కూడా వెళ్ళిపొండి" అన్నదామె.

రాజు నిర్విణ్ణుడయినాడు. అందాల రాశి యౌవనవతి అయిన తన అర్ధాంగి మనోగతమేమిటో అతనికి సరిగా అర్థం కాలేదు.

కాని ఆమెపై విపరీతమైన కరుణ కలిగింది. పురుషాధిక్య ప్రపంచమే అయినా స్త్రీని గౌరవించవలసినప్పుడు అతడు ఆలోచనా మగ్నుడవుతాడు. జాలిపడవలసిన అవసరం వచ్చినప్పుడు ఇంక ఆలోచించవలసిన అవసరమేమున్నది? అనుకుంటాడు.

"అర్ధాంగీ! నీ మనోగతాన మండుతున్న అగ్నిగుండాలున్నాయా? నీ అంతర్యమేమిటో నాకింకా అర్థం కాలేదు" అన్నాడతడు కరుణ జాలువారుతున్న స్వరాన.

"ప్రభూ! మీ నించి నేను ప్రేమను ఆశించాను. ఆత్మీయతా బంధాన్ని ఆశించాను. బ్రతుకు అర్థాలన్నీ సఫలం కావాలని ఆశించాను. కాని సానుభూతిని మాత్రమే మీరు నాకివ్వగలుగుతున్నారు" అన్నదామె.

చురికలు శరీరంలోకి దిగిపోతున్నట్లు విభ్రాంతుడయినాడు రాజు. అతనికి తల తిరిగి పోయింది. ఆమె ఔన్నత్యం ముందు తాను తల దింపుకోవలసిన స్థితి ఏర్పడుతుందన్న సంశయంతో తన మనసును విగ్రహాన్ని తానే శంకించుకున్నాడు.

"అర్ధాంగిగా మా మనసుకు నచ్చిన నెచ్చెలిగా నీవు మా ప్రేమసింహాసనం మీద అధివసించినావు. కాని ఇంత విరక్తికి కారణమేమిటో రవంత అయినా అర్థంకాలేదు" అన్నాడతడు.

సుదేష్ణ విరక్తిగా నవ్వింది.

"రాజా నేను మీ చేయి పట్టిందీ, మీ ఇంట కాలు పెట్టిందీ ఎందుకు, తల్లిని అయేందుకు కాదా?" అని తల దింపుకుని మరోకవంకకు తిరిగిపోయిందామె.

రాజు అప్రతిభుడయినాడు. నీవు తండ్రివి కాలేవని రాజవైద్యులు చెప్పిన మాటలు అతనికి జ్ఞాపకం వచ్చినాయి. కట్టుకున్నదానితో సంభాషించేందుకయినా అతనికి శక్తి చాలలేదు. ఒత్తయిన చెంపలు కన్నీట తడిసి చిత్తడి అవుతున్నా ఉత్తరీయాన ఒత్తి ఓదార్చేందుకయినా అతడు శక్తి విహీనుడయి మరలి పోయినాడు.

* * *

మరునాడు బలి మహారాజు ఆ గంగా తీర సైకతాల మీద ఒంటరిగా తిరుగాడుతున్నాడు. అర్ధాంగి అంతరిక వాదన అతని మనోఫలకం మీద చీకటి గుర్తులను ముద్రిస్తోంది.

ఆలోచనా వివశుడయిన రాజుకు అల్లంతదూరాన గంగాజలాలలో కొట్టుకు వచ్చే ఒక ఆకృతి కన్పించింది. అతడు నిలిచి చూచినాడు.

సందేహమేలేదు. అది మానవాకృతి. అతడు వడివడిగా గంగాజలంలో ఈది ఆ ఆకృతిని ఒడ్డు పట్టించినాడు. అతని శరీరాన్ని బంధాలనించి విముక్తం చేశాడు.

"ఓయీ! ఆకృతి విశేషాన నీవు బ్రాహ్మణుని వలె ఉన్నావు. ప్రాణాపాయ స్థితిలో ఉండి కూడా వేదనాదాలను విన దిస్తున్నావు. చూడగా పుట్టంధునివలె కూడ ఉన్నావు. బంధితుడవయి ఉన్నావు కాబట్టి ఇది ఆత్మహత్యా ప్రయత్నం కాదని తెలుస్తూనే ఉంది.

జాత్యంధుడవు. పండితుడవు. ద్విజుడవు — నీ కెందుకు పటినదయ్యా ఈ దురవస్థ?" అని ప్రశ్నించాడు బలి. అతడు ముందుగా రాజుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఆ పైని అతనిపై ఆశీస్సులు కురిపించినాడు.

"రాజా! నా పేరు దీర్ఘతముడు. బృహస్పతి అనే బ్రాహ్మణుని తనూభవుడను. ప్రద్వేషిణి అనే పేరుకల వనితను పెండ్లాడినాను.

పుట్టుంజీకుడను కావటంనించి భార్య చేత పోషింపబడినాను. ఆమె నా వల్ల క్షేత్రవతి (సంతానవతి) అయింది. కాని నీ చేత పోషింపబడవలసిన నేను నిన్ను పోషిస్తున్నాను. భర్త అనగా పోషించు వాడని కదా అర్థం?

నీవు భర్త అనే పదాన్నించి పరిత్యజింపదగినవాడవు. భరించలేని నీవు భర్తవు కాగలవా? నా బిడ్డలను నాకు వదలి నీవు నన్ను విడిచిపో" అన్నది ప్రద్వేషిణి.



బిడ్డలుకూడ ఆమె మాటలకు అండగా నిలిచారు.

నన్ను బంధించి గంగలో విడిచి పెట్టినారు. వేదపఠనమే నా ఊపిరి.

అందునించి ఊపిరులున్నంతవరకూ వేదం చదువుకుంటూపోవాలని నిర్ణయించుకున్నాను. కాని నీవు నన్ను కాపాడినావు.

నీకు కావలసినదేమిటో అడుగు ఇచ్చేస్తాను" అన్నాడు జాత్యంధుడయిన దీర్ఘతముడు.

రాజుకి నవ్వు వచ్చింది.

"నీవు నాకేమివ్వగలవు?" అన్నాడు అతడు నవ్వుతూ! కాని దీర్ఘతముడు అఖండుడు. అంతటితో వదిలిపెట్టలేదు రాజుని బతిమాలసాగాడు.

"రాజా! బ్రాహ్మణుడనని, నిర్ధనుడనని, నీ చేత ప్రాణాపాయస్థితి నించి ఉద్ధరించబడినవాడనని చులకన చేయకు.

ఈ ప్రకృతి సిద్ధాంతాలు చిత్రమయినవి. అందరికీ అన్నీ ఉండవు. ఎవరికీ ఏమీ లేకుండానూ ఉండదు. చూడు నీకు కనులున్నాయి. నాకు లేవు.

నీకు రాజ్యముంది-నాకు లేదు.

కాని నా దగ్గర వేదాలున్నాయి. అవి నీకు ఉన్నాయా?" అని అడిగాడతడు.

రాజు ఆలోచనలో పడిపోయినాడు.

అతని మనసులో మెరుపులు మెరిశాయి. 'అవును నిర్ధనుడయినా విద్యావంతుడు. అంధుడయినా ఆలోచనాశీలి. అన్నింటినీ మించి సంతానవంతుడు' అనుకున్నాడు.

"దీర్ఘతమా! నీవు చెప్పినది యథార్థమే! ప్రకృతి అందరికీ అన్నీయివ్వదు. నీవు సంతానవంతుడవు. నీ అర్థాంగి క్షేత్రవతి అయింది. నా అర్థాంగి ఆ అదృష్టానికి నోచుకోలేదు" అన్నాడతడు ఖిన్నవదనుడయి. దీర్ఘతముడు తన ప్రాణదాత వట్ల జాలిపడ్డాడు.

రాజు అతనిని వెంటపెట్టుకుని తన రాజ మందిరానికి తీసుకునిపోయాడు. అపురూపంగా సపర్యలు చేయించి అమృతమయిన అతిథ్యమిచ్చాడు.

"దీర్ఘతమా! ఈ విషయంలో సనాతన ధర్మాలు ఏమని చెప్తున్నాయి" అని అడిగాడు.

"రాజా! మాతృస్వామిక వ్యవస్థలో స్త్రీ సర్వోన్నతురాలుగా పూజింపబడింది. ఈ పురుషాధిక్య ప్రపంచం వచ్చాక ధోరణులు మారినాయి. సహధర్మచారిణిని సంతానవతిని చేయలేని భర్త భార్యకు స్వేచ్ఛ యివ్వాలి.

ఆమె మరెవరినయినా పెళ్ళాడవచ్చు. లేదా యోగ్యుడయిన మరొక పురుషుని వల్ల క్షేత్రవతి కావచ్చు. ఇది మన సనాతన ధర్మాలు నిర్ణయించిన సాంఘిక న్యాయం" అని బదులు పలికినాడు దీర్ఘతముడు.

"విప్రోత్తమా! నీవు వేదవిదుడవు. యోగ్యుడవు. నా అర్ధాంగిని క్షేత్రవతిని చేయండి. మాతృత్వం నించి ఆమె ఎందుకు వంచితురాలు కావాలి? ఆమెకు న్యాయం చేకూర్చండి" అని అంజలి ఘటించినాడు బలి.

దీర్ఘతముడు తన ప్రాణదాత కోరికను కాదనలేదు.

ఈ వార్తను విని రాజపత్ని నిర్విణ్ణురాలు అయింది. దీర్ఘతముని వద్దకు పరుగున వచ్చిందామె.

"ఓయీ! కపటీ! జాత్యంధుడవు, వృద్ధుడవు. పరభార్యను అనుభవించాలన్న ఆశ నీకెందుకు? పుట్టుంజీకుడవయినా పాడు బుద్ధులు పోలేదు" అని నిందించటం ప్రారంభించిందామె.

ఆమె తిట్టినవన్నీ సంయమనంతో భరించాడు దీర్ఘతముడు. ఆమె ఆవేశం కొంతసేపటికి సడలిపోయింది.

"రాజపత్నీ! ఈ రాజు నా ప్రాణదాత. అతని వంశం నిలుపుకోవాలన్న తపన అతనిది. నిన్ను క్షేత్రవతిని చేయగల సామర్థ్యం అతనికి లేదు.

తన అసమర్థతను నా ముందు అంగీకరించాడు. వంశాన్ని నిలుపమని అర్థించాడు.

నా ప్రాణదాత కోరికను మన్నించటం ఒక పవిత్ర కార్యంగా, ఒక యజ్ఞంగా సంభావించినాను నేను.

అంతే కాని స్త్రీ శరీరాన్ని తాకాలన్న తపనతో మాత్రం కాదు" అని బదులిచ్చినాడు దీర్ఘతముడు. అయినా రాజపత్ని మనసు సమాధానపడలేదు.

"నా యందు నీవు కన్న సంతానం రాజుకు వారసులు కాగలరా?" అని అడిగిందామె

అవునని తల ఊగించాడు దీర్ఘతముడు.

"రాజపత్నీ! మాతృత్వమనే మహనీయమయిన పదవి నించి నీవెందుకు వంచితురాలవు కావాలి? దాంపత్యంలో స్త్రీ పురుషు లిరువురికీ సమానమయిన ప్రతిపత్తి ఉండి తీరుతుంది. అది న్యాయం.

రాజు అసమర్థుడయినప్పుడు ఆబాధను రాణి అనుభవించాలనటం సాంఘికమయిన న్యాయం కాదు. నేను వృద్ధుడను. జాత్యంధుడను. అందువల్ల అయోగ్యుడను అని నీవు భావిస్తే మరొకరివల్ల అయినా నీవు సంతానవతివి కావచ్చును. తప్పు లేదు.

ఆభిజాత్యమనేవి కల్పించుకున్న ఒక ఆభాస కాకూడదు. సామాజిక న్యాయాలు మనుషులు నిర్ణయించుకుంటారు. అవి

## పద్య సమాధి

పద్యాన్ని లోతుగా తవ్వు
తున్నాడు కవి
టన్నుల కొద్దీ మన్ను కింద
టన్నుల కొద్దీ మనసు కింద
కప్పబడి వుంది పద్యం
ఇంత లోతుగా దీన్ని
ఎవరు పాతేశారో తెలీదు.
దివా రాత్రాలు తవ్వి
శవపేటికను వెలికి తీయాలి.
ప్రాణవాయువు తగిల్తే
ఫరవాలేదు బతకొచ్చు
పద్యాన్ని లోతుగా తవ్వి
ప్రేత పేటికని తెరిచాక
ప్రతిసారీ అందులోంచి
బతికొచ్చే శవం తనే

—ఇస్మాయిల్

## సాహితీ క్విజ్

1. "ఆళ్వారు" — అంటే—శైవ మతస్థుడా, శ్రీవైష్ణవుడా?
2. "ఋక్కులు" అనే ఖండిక ఏ గ్రంథంలో వుంది?
3. "శ్రీశ్రీ కవితా ప్రస్థానం" అనే విమర్శనా గ్రంథం వ్రాసినది?
4. నాగరిక ద్రావిడ భాషలుగా ప్రసిద్ధి చెందినవి?
5. "గులాబోణ్ని"—ఏ ప్రాంతపు మాండలిక పదం?
6. "ఉభయ కవి మిత్ర" బిరుదాంకితు డెవరు?
7. సాహిత్యాన్ని పురాణాల మార్గంనుంచి—ప్రబంధ మార్గానికి తెచ్చినవాడు?
8. ఎవరి కీర్తనల్లో సంగీత పాండిత్యంతోపాటు సాహిత్య పాండిత్యం మెండుగా వుంటుంది?
9. "ముక్త కావ్యాలు" అని వేటిని అంటారు?
10. రవీంద్రుని నాటకాల్ని అనువదించిన ప్రముఖ సాహిత్య రాజకీయవేత్త?

—ఎం. డి. సౌజన్య

### సమాధానాలు

1. శ్రీవైష్ణవుడు
2. మహాప్రస్థానంలో
3. అద్దేపల్లి రామమోహనరావు
4. తమిళ, మలయాళ, తెలుగు, కన్నడ, తుళు, కొడగు- భాషలు
5. తెలంగాణా
6. తిక్కన
7. శ్రీనాథుడు
8. క్షేత్రయ్య-త్యాగయ్య
9. శతకాలు
10. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

ప్రకృతి ధర్మాలకు విరుద్ధం కారాదన్నదే మన సంప్రదాయం" అని వివరించాడు దీర్ఘతముడు.

ఇంత చెప్పినా అతని వల్ల సంతానవతి అయ్యేందుకు రాజపత్ని మనసు అంగీకరించలేదు. బలికి తెలియకుండా తన బదులుగా దాసిని దీర్ఘతముని వద్దకు పంపిందామె.

అతడు జాత్యంధుడు కావడం నించి గుర్తించలేడని భావించిందామె.

కాని ఆ ప్రయత్నమూ విఫలమయింది.

ఒకనాడు దీర్ఘతముడు అన్నాడు:

"రాజపత్నీ! అభిజాత్యమనగా అహంకారం. దాన్ని నీవు వదలిపెట్టాలి. స్త్రీకి క్షేత్రవతి అయ్యేది ప్రకృతి ఇచ్చిన అధికారం.

దానిని నీవే చేజాప్చుకుంటున్నావు.

భర్త తనను సంతానవతిని చేయలేనప్పుడు ఆమెకు అతనిని వదిలిపెట్టేందుకయినా మరొకరివల్ల సంతానవతి అయ్యేందుకయినా అర్హత ఉన్నది. దీనిని నీవు కాదన్నా అది ప్రకృతి ధర్మమే!


రాజు నా ప్రాణదాత. నీకు ప్రాణసముడు.

అతని కోరికను మన్నించటం నాకయినా, నీకయినా అనివార్యం. నా వల్ల కాకున్నా మరొకరి వల్లనయినా నీవు క్షేత్రవతివి కావాలి" అన్నాడతడు.

రాజపత్ని ఆలోచించక తప్పలేదు.

కొద్ది సంవత్సరాల తరువాత బలి మహారాజు ముచ్చట తీరిపోయింది. దీర్ఘతముడిప్పుడు జరాపీడితుడయినాడు.

కాని రాజపత్ని ఇప్పుడు క్షేత్రవతి!




## సంఖ్యావినోదం

గతవారం సంఖ్యావినోదంలోని 20వ ప్రశ్నకు సమాధానాన్ని యీ దిగువ విధంగా సవరించి చదువుకోవలసిందిగ కోరుతున్నాం.

" 2ను నాలుగు సార్లు ఉపయోగించి యీ క్రింది సంఖ్యలను వ్రాయవచ్చు.

$2222, 222^2, 22^{22}, 2^{222}, 22^{2^2}, 2^{22^2}, 2^{2^{22}}$. వీటన్నిటిలో $2^{2^{22}}$ పెద్దది. దీని విలువ $2^{4194304}$ అవుతుంది. ఇది యెంత పెద్ద సంఖ్యో మీరే ఊహించండి."




తపాలుద్వారా చిత్రకళ!

వర్ణం పూరంపు చిత్రం చిత్రించ వలయునా?



25 సంవత్సరములకుపైగా తమ నమ్మకమునకును శక్తికును పేరు పొందిన

సంతసుని చిత్ర విద్యాలయము ద్వారా

తపాలుద్వారా తెలుగు, ఆంగ్లము, తమిళము, మళయాలం మొదలగు 5 బాషలలో ఇంటిలో ఉన్నట్లే తమ చిత్ర అనుభవమును శక్తిను ఉపయోగ పద్ధతిలో అభివృద్ధి చేయవచ్చు.

SANTHANU'S CHITIRA VIDYALAYAM 1957 25 1982 SILVER JUBILEE

పూర్తి వివరములకు 90 పైసలు స్టాంపులతో మనవిచేయుము:-

**Santhanu's Chitira Vidyalayam**
C/o CHITIRA KULLAN (J) Chintadripet, Madras-600 002.

modern/SCV/tgu-16